సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడు

శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీనివాసుడిని సూర్యప్రభ వాహనంపై మాడవీధుల్లో ఊరేగించారు. గోవింద నామస్మరణలో ఆలయ ప్రాంగణం మార్మోగింది. – బంజారాహిల్స్, అక్టోబర్ 7

ప్రజావాణికి మూడు ఫిర్యాదులు

డీసీ రవికుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

బండ్లగూడ.అక్టోబర్ 7 : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ డీసీ రవికుమార్ తెలిపారు. సోమవారం రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో వివిధ విభాగల అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యాదులు వచ్చాయి. ఇందులో వీధి కుక్కలు, విద్యుత్ దీపాలు, అసెస్‌మెంట్‌కు సంబంధిచినవి అన్నారు. ఫిర్యాదులను ఆయా విభాగాల వారికి పంపించి త్వరగా పరిష్కరించవలసిందిగా అదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

లబ్ధిదారుకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్

మణికొండ, అక్టోబర్ 7: సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ చిత్రపురి కాలనీకి చెందిన లబ్ధిదారు సత్యనారాయణకు రూ.42 వేలు, పుప్పాలగూడకు చెందిన లలితకు రూ.60 వేలు సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. పేదలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకొని పూర్తి బిల్లులతో కూడిన దరఖాస్తును అందజేస్తే వారికి వెంటనే నిధులు మంజూరయ్యేలా చూస్తామన్నారు. కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్, మాజీ సర్పంచ్ జైహింద్ రావు, నాయకులు కుమార్, జి.శ్రావణ్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్, అక్టోబర్ 7: దేవీ శరన్నవరాత్రి వేడుకలు జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని తన నివాసం వద్ద శ్రీ చక్ర అర్చనపూర్వక మూలమహామంత్ర చండీ హవనం నిర్వహించారు. అనంతరం గోపూజలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫిలింనగర్‌లోని జ్ఞానీజైల్‌సింగ్‌నగర్ బస్తీలో అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం అమ్మవారు శ్రీ లలితాదేవి రూపంలో భక్తులకు కనువిందు చేసింది.

శ్రీ లలితాదేవి అలంకరణలో పెద్దమ్మతల్లి ..

దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి శ్రీ లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీ లలితాదేవిగా పెద్దమ్మ తల్లి

జూబ్లీహిల్స్ : దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీచక్ర అర్చన పూర్వక చండీ హవనం జరిపించి గో పూజలో పాల్గొన్నారు.

దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రనగర్‌లో జై భవాని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి పూజా కార్యక్రమాలలో కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విక్కీ, శంకర్, పుంటి, వినయ్, మనోజ్, మోయిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి : డివిజన్ పరిధిలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల వద్ద భక్తులు పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఎర్రగడ్డ : ఎర్రగడ్డలో అమ్మవారు సోమవారం మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కూడా జరిగాయి.

దేవీ నవరాత్రులలో భాగంగా యూసుఫ్‌గూడలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పూజలు నిర్వహించి అన్నాదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం

గోపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

హరిహర క్షేత్రంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



మైలార్‌దేవ్‌పల్లిలో దుర్గామాత పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

అత్తాపూర్‌లో రఘువీరా భక్త సమాజ్ ఆధ్వర్యంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

అమ్మవారి పూజలలో పాల్గొన్న భక్తులు

దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా యూసుఫ్‌గూడలో అన్నప్రసాద వితరణ చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని

రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్‌కు కలిసి గురుద్వార్ నిర్వహకులు చేతన్‌సింగ్ తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 7: పండుగలను ప్రజలంతా కలిసి మెలిసి శాంతియుతవాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ నౌసంబర్ ప్రాంతంలో దసరా వేడుకల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని గురుద్వార్ నిర్వాహకులు చేతన్‌సింగ్ సోమవారం రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, అత్తాపూర్ సీఐ వెంకటరామిరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేతన్‌సింగ్ మాట్లాడుతూ.. దసరా సందర్భంగా నౌసంబర్ ప్రాంతంలో భారీ ఊరేగింపు చేపట్టడం జరుగుతుందన్నారు. గౌలిగూడ, అంబర్‌పేట్, అమీర్‌పేట్ గురుద్వార్‌లతో పాటు హైదరాబాద్ నలుమూలలో ఉన్న గురుద్వారాల నుంచి భారీగా ఈ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. ఊరేగింపులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశామన్నారు. దీనికి పోలీసులు సానుకూలంగా స్పందించారని అన్నారు. శీకర్ హర్‌భజన్‌సింగ్, శైలేందర్‌సింగ్, హర్‌జీత్‌సింగ్, జితేందర్‌సింగ్, బాలజ్యోత్‌సింగ్ తదితరులున్నారు.

జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు

జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ హరి ప్రసాద్

బంజారాహిల్స్,అక్టోబర్ 7: జూబ్లీహిల్స్ రోడ్ నం. 36లోని పెద్దమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ అన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మ గుడి పరిసరాల్లో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతున్నదని స్థానికుల ఫిర్యాదు మేరకు స్థానిక ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఏసీపీ హరిప్రసాద్ సోమవారం పర్యటించారు. పెద్దమ్మగుడి కమాన్ నుంచి ఆలయం గేటువరకు రోడ్డుకు రెండువైపులా వాహనాలు పార్క్ చేయడాన్ని గమనించిన ఏసీపీ వాటిని తొలగించాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే వాహనదారుల నుంచి పార్కింగ్ ఫీజు వసూ లు చేస్తున్న ప్రైవేటు కాంట్రాక్టర్ ట్రాఫిక్ నియంత్రణకు మాత్రం చర్యలు తీసుకోవకపోవడంపై ఏసీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్కింగ్ రుసుమును తప్పించుకునేందుకు చాలామంది తమ కార్లను, టూ వీలర్లను రోడ్లమీదనే వదిలివెళ్తున్నారని స్థానికులు ఏసీపీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పెద్దమ్మ గుడిలో పార్కింగ్ కాంట్రాక్ట్ బాధ్యతలు చూసే వ్యక్తులు భక్తులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఆయన ఉంటుందని హెచ్చరించారు.

నవంబర్ 2 నుంచి అయోధ్యలో మహా క్రతువు

ఖైరతాబాద్, అక్టోబర్ 7: శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్, కంచి కామాక్షి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 2న అయోధ్య వేదికగా, శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహాయాగం నిర్వహిస్తున్నట్లు టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యాగానికి సంబంధించిన బ్రోచర్లను నిర్వహణ కమిటీ సభ్యులు సత్యమూర్తి, డీఎస్ఎన్ మూర్తి, డాక్టర్ జి.వెంకటేశ్వర్ రాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ, ప్రపంచ శాంతి, విశ్వశ్రేయస్సు లక్ష్యంగా ఈ యాగం నిర్వహిస్తున్నామని, కలియుగం ప్రారంభమైన తర్వాత పురాణేతిహాసాల ప్రకారం ఎన్నో యాగాలు జరిగాయని, కాని ఇలాంటి యాగం జరుగడం ఇదే ప్రథమం అని అన్నారు. 57 రోజుల పాటు నిర్విరామంగా జరిగే ఈ మహాక్రతువులో 900 మంది రుత్వికులు వేద మంత్రాలు జపిస్తూ యాగ విధులను నిర్వహిస్తారన్నారు. ప్రతి రోజూ పదివేల మంది భక్తులకు అన్నదానం చేస్తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఈ యాగంలో పాల్గొంటారని, సామాన్యులు కూడా ప్రతి రోజు జరిగే 14 హోమాలు, రెండు సహస్ర చండియాగంలో పాలుపంచుకోవచ్చని తెలిపారు. వివరాలకు https://niyuthachan dirudrayagam. bharattemples. org లో సంప్రదించాలన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు

కమలాపురి కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌రాజ్‌కుమార్‌పటేల్

జూబ్లీహిల్స్, అక్టోబర్7: యూసుఫ్‌గూడ డివిజన్‌లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం డివిజన్‌లోని కమలాపురి కాలనీలో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, అసోసియేషన్ సభ్యులు కాశీనాథ్, నందు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఏఈ వెంకటేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, కార్యదర్శి ఐలపాక నర్సింగ్‌దాస్, నాయకులు కైసర్ జహాన్, గీతా గౌడ్, స్రవంతి, అమ్మాజీ, అరుణ, రత్నకుమారి, రమాదేవి, రేణుక, ప్రసన్న, అశోక, సీహెచ్. సాయిలక్ష్మి, రజిని, భాగ్యలక్ష్మి, బసవరాజు, వేణుగోపాల్, నాగరాజు పాల్గొన్నారు.

హేమవతినగర్‌లో అధికారుల పర్యటన

ఎర్రగడ్డ, అక్టోబర్ 7: ఎర్రగడ్డ డివిజన్ హేమవతినగర్ బస్తీలో సీవరేజీ పైప్‌లైన్ విస్తరణ పనులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మంజూరు చేయించారు. సదరు పనులను త్వరలో మొదలుపెట్టనున్న నేపథ్యంలో జలమండలి అధికారులు హరిశంకర్, శ్రీనివాస్‌లు సోమవారం బస్తీలో పర్యటించి అంతర్గత రోడ్లు, వీధులను పరిశీలించారు. పనుల సందర్భంగా బస్తీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానికులు సహకరించాలని అధికారులు కోరారు. హేమవతినగర్ సంక్షేమసంఘం అధ్యక్షుడు కె.బాలు, యాదగిరి, నర్సింగ్‌రావు, రాము, వాసు, నర్సింగ్, జంగయ్య ఉన్నారు.

హేమవతినగర్‌లో పర్యటించి డ్రైనేజీని పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకోవాలి

కాటేదాన్ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన వలస కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 7: ఐక్యమత్యంతో ఉద్యమించినప్పుడే తమ హక్కులను సాధించుకోగలమని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ అన్నారు. కాటేదాన్ క్లస్టర్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వలస కార్మికుల సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రుద్రకుమార్ హాజరై మాట్లాడుతూ.. కాటేదాన్ ఇండస్ట్రియల్ పరిధిలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు రోజు వారి కూలీలుగా, హమాలి కార్మికులుగా పనులు చేస్తున్నారన్నారు. పరిశ్రమల ఉత్పత్తి ఆధారంగా నెల, రెండు నెలలు పనులు చేయించుకొని యాజమాన్యాలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అంతర్జాతీయ వలస కార్మికుల చట్టం 1979 ఆధారంగా ఐడీ కార్డులు, కేవైసీ, వసతి గృహం, ఇతర బెనిఫిట్స్ అమలు చేయాలని అన్నారు. అనంతరం కాటేదాన్ ఆఫీస్ నూతన వలస కార్మికుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా లలన్, ఎస్. మహేశ్, కార్యదర్శిగా టి.మధుకర్, సహాయ కార్యదర్శులుగా ఎండీ జారత్, కృష్ణగౌడ్, కోశాధికారిగా భీమ్‌శెట్టి, కమిటి సభ్యులు 30 మందిని ఎన్నుకున్నారు.

కామ్రేడ్ మార్క్స్ వర్ధంతి..

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రంగారెడ్డి జిల్లాలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ మార్క్స్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, కార్యదర్శి డాక్టర్ బి.భువనేశ్వరి, ఎం.సురేశ్, ప్రభాకర్, సీఐటీయూ నాయకులు జె.రుద్రకుమార్, జి. కురుమయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు జె.తనిష్క్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 7 : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మిగూడ బృందావన్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా ఉండటంతో చాలా కాలంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భయంగుప్పిల్లో బతికిన సందర్భాలు అనేకం, గతంలో మూగజీవాలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. దీంతో సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించక పోవడంతో నమస్తే తెలంగాణ పత్రిలో 'ఆదమరిస్తే అనంతలోకాలకే' అనే శీర్షికన ఆదివారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు సోమవారం కంచెను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. సమస్య పరిష్కారానికి కృషిచేసిన నమస్తే తెలంగాణ పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాటేదాన్ విద్యుత్ ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు దిమ్మెలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ప్రాంతంలో ఎర్తింగ్ వస్తుందని చిన్న పిల్లలు, మూగ జీవాలు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు.

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

మణికొండ, అక్టోబర్ 7: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా దసరా, బతుకమ్మ పండుగలు నిలుస్తాయని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. సోమవారం కోకాపేట్ కమ్యూనిటీహాల్ ప్రాంతంలో నార్సింగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 16 ఫీట్ల బతుకమ్మ ముందు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను తీసుకువచ్చి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపాలవిజయ్‌బాబు, కౌన్సిలర్లు యాదమ్మ, ఉషారాణి, దుర్గేశ్‌యాదవ్, శివారెడ్డి, కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, డిఈఈ నర్సింహ్మరాజు, మేనేజర్ యోగేశ్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అకౌంటెంట్ కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన 16 ఫీట్ల బతుకమ్మ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోకాపేట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అమ్మపల్లి ఆలయం వద్ద మాజీ జడ్పీటీసీ తన్విరాజుతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్ రూరల్ : ఆడబిడ్డల పండుగా బతుకమ్మ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. సోమవారం రాత్రి శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి దేవాలయం వద్ద మాజీ జడ్పీటీసీ తన్విరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. ఆడబిడ్డల పండుగా బతుకమ్మ వేడుకలు తెలంగాణలో వైభవంగా కొనసాగుతున్నాయని వివరించారు. 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్విరాజు, చంద్రారెడ్డి, రాజుముదిరాజ్, వెంకటేశ్ గౌడ్, శివాజీ, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేఎన్‌ఏఎఫ్‌యూకు స్థలం కేటాయించడంపై హర్షం

ఖైరతాబాద్, అక్టోబర్ 7 : జవాహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ సైన్స్ ఆర్ట్స్ యూనివర్సిటీకి ప్రభుత్వం స్థలం కేటాయించడం హర్షణీయమని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ వర్సిటీ లో పది ఎకరాల స్థలం కేటాయించారని, కళాకారులను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్న సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. శిల్పి, ఆర్కిటెక్ట్‌లు ఎస్ఎం పీరాన్, రవీందర్ రెడ్డి, గౌరీ శంకర్, రాజేందర్, సుధానిధి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఎస్‌పీ ఇన్‌చార్జిగా రమేశ్

బంజారాహిల్స్,అక్టోబర్ 7: బహుజన సమాజ్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా బంజారాహిల్స్‌కు చెందిన సీనియర్ నేత దోరపల్లి రమేశ్ నియమితులయ్యారు. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఈ మేరకు రమేశ్‌ను పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రకటించారు. దళితుల ఐక్యత కోసం పాటుపడుతూ బీఎస్‌పీని విస్తరించేలా పనిచేయాలని సూచించారు.

67వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

హిమాయత్‌నగర్, అక్టోబర్7: కల్లుగీత వృత్తిరక్షణ, వృత్తిదారుల హక్కుల కోసం ఏర్పాటైన గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను ఈ నెల 19, 20 తేదీల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలో ఘనంగా నిర్వహించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గీత వన పెంపకానికి పది ఎకరాల భూమి, దుకాణాల ఏర్పాటు వెయ్యి గజాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాదవశాత్తు చెట్లపై నుంచి కింద పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సకాలంలో అందజేయాలని అన్నారు.

బతుకమ్మ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 7: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో బతుకమ్మ ఉత్సవాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పల్లెచెరువు వద్ద బతుకమ్మ కొలను, తదితర మౌలిక వసతులపై అధికారులతో కలిసి పర్యటించి సందర్శించారు. బలరామకృష్ణ భక్త మండలి అధ్యక్షుడు అక్కెం కృష్ణ, అనిల్‌ముదిరాజ్, రావుల భాస్కర్, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి ..

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. దుర్గా నగర్‌లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ పనులను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులల్లో నాణ్యతా లోపాలు లేకుండా చేయాలన్నారు. జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్‌గౌడ్, ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.